AP 4PG 10 12 2024TUESDAY qxp_Layout 1 09-12-2024 11:41 PM Page 1





# అనంత ప్రభ

తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి

5

మంగళవారం 10 - 12 - 2024


# పి. ఎస్. యఫ్. ఐ.రాష్ట్ర మహాసభలు మొదటి రోజు విజయవంతం

అనంతపురం. డిసెంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో నగరంలో బాల బాలికల ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులతో ర్యాలీ అనంతరం ముఖ్య అతిథులతో సభ

అనంతపురం నగరంలోని వీకే భవన్ నందు ర్యాలీ అనంతరం పి. ఎస్. ఎఫ్. ఐ.రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ ఆలం అధ్యక్షతన సమావేశం ప్రారంభించడం జరిగింది ఈ ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ రంగస్వామి గారు డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు దేశంలో ఉన్నటువంటి విద్యార్థుల సమస్యలు దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు భవిష్యత్తులో విద్యలోనే కాదు విద్యా సమస్యలను వెనక తీసుకున్నటువంటి విద్యార్థి సంఘాలలో ఆనాటి భగత్ సింగ్ గారు తన ఇరువై మూడు ఏళ్ల వయసులోనే ఎన్నో సమస్యల కోసం పోరాటం చేసి మరణించి స్వాతంత్ర సమరయోధులుగా నిలిచారు అలా విద్యార్థులు కూడా భగత్ సింగ్ లాగా ఉండాలని విద్యార్థులకు స్ఫూర్తిని నింపారు అలాగే ఆర్ సి పి ఐ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్, ఆర్ సి పి ఐ రాష్ట్ర నాయకులు నాగన్న, మహిళా సంఘం రాష్ట్ర ఇంచార్జ్ నాగమణి, రాష్ట్ర సహకార దర్శి ప్రసన్నకుమార్పి.పి ఎస్. యఫ్. ఐ.రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రతిభ భారతి,మాట్లాడుతూ

విద్య, విజ్ఞానాన్ని చైతన్యాన్ని అందించాలి. అట్టి విద్య, నేడు దేశంలో సరుకుగా




మారింది. అందరికీ సమాన స్థాయి నుండి డబ్బున్న వారికే నాణ్యమైన విద్య అనే స్థితికి చేరింది. ముఖ్యంగా ప్రపంచీకరణ ఫలితంగా మరింత విశృంఖలంగా త-యారైనది. అసమాన స్థితి నుండి సమానత్వ స్థాయికి చేరాలంటే, ప్రభుత్వాలు విద్యను ప్రభుత్వ పరం చేయాలి. అందుకోసం పోరాటాల్ని వివిధ రూపాల్లో సంఘటితంగా తీవ్రతరం చేయాల్సిన అవసరమున్నది. ఆ వైపుగా పి ఎస్. యఫ్. ఐ పోరాడాల్సిన అవసరం ఉంది.ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం తెచ్చింది. 10ం2ం3 కి బదులుగా 5ం3ం3ం4 విద్యను తీసుకువస్తున్నది. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేసే కుట్ర చేస్తున్నది. విద్యార్థులకు సామాజిక స్ఫూర్తినిచ్చే పూలే, భగత్ సింగ్, అంబేడ్కర్, పెరియార్ వంటి వారి జీవిత చరిత్రలను మరియు డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగిస్తోంది. మరో వైపు బ్రిటీష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను చేర్చి, దేశ చరిత్రను వక్రీకరిస్తున్నది. బాల్యం నుంచే విద్యార్థుల మెదడుల్లోకి మతతత్వ భావజాలం నింపుతోంది. జ్యోతిష్యం, వాస్తు కోర్సుల పేర్లతో విద్యార్థుల్లో మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నది.వీటన్నిటి సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ కార్యక్రమంలో పి. ఎస్. యఫ్. ఐ రాష్ట్ర నాయకులు మనోజ్ కుమార్ ఎస్.జీవన్ కుమార్ టి.అవీన్ బాబు చి.రవి కుమార్ కె. అనిల్ కుమార్ బి. చంద్ర మౌళి,వై.రవి కుమార్ పి.సంతోష్,తదితరులు పాల్గొన్నారు

---

## నేటి నుంచి రెవెన్యూ సదస్సుల ప్రారంభం డిప్యూటీ తహాశీల్దారు సూర్యప్రతాప్ యాదవ్



కూడేరు, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల వ్యాప్తంగా మంగళవారం 10వ తేదీ నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహాశీల్దారు సూరి ప్రతాప్ యాదవ్ ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు. ఉదిరిపికొండ గ్రామంలో మంగళవారం 10-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వీఆర్వో లక్ష్మణ ఆధ్వర్యంలో పీర్ల చావడి నందు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. అలాగే కొర్రకోడు గ్రామంలో 11-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సును నిర్వహిస్తారు. అదేవిధంగా ఇప్పేరు గ్రామంలో 17-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వీఆర్వో ఇమ్రాన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ నందు నిర్వహిస్తారు. కలగళ్ల గ్రామాలలో వీఆర్వో శంకర్ నారాయణ ఆధ్వర్యంలో 18-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటలకు వరకు ఆర్డిటి స్కూల్ నందు రెవెన్యూ సదస్సు జరుగుతుంది, అలాగే మరుట్ల గ్రామంలో 19-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ సచివాలయం నందు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. అదేవిధంగా గోటుకూరు గ్రామంలో 20-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వీఆర్వో కుళాయి స్వామి పరిధిలో రెవెన్యూ సదస్సును గ్రామ సచివాలయం నందు నిర్వహిస్తారు. బ్రాహ్మణపల్లి లో 21-12-2024 న ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రచ్చకట్ట దగ్గర రెవెన్యూ సదస్సు ను నిర్వహిస్తారు. కమ్మూరు గ్రామంలో 24-12-2024 న ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 వరకు వీఆర్వో రామకృష్ణ పరిధిలో సచివాలయం నందు నిర్వహిస్తారు. అదేవిధంగా జయపురం గ్రామం నందు వీఆర్వో గోపాల్ పరిధిలో 26-12-2024 న ఉదయం 9:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆర్ డి టి స్కూల్ నందు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారు. అలాగే ఏం ఏం హల్లి గ్రామం నందు వీఆర్వో లింగారెడ్డి ఆధ్వర్యంలో 27-12-2024 న ఉదయం 9:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పీర్ల చావడి నందు రెవెన్యూ సదస్సు జరుగుతుంది. కూడేరు గ్రామం నందు 28-12-2024 న 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వీఆర్వో వెంకట రమేష్, మరియు ఎర్రమ్మ గ్రామ రెవెన్యూ పరిధిలో గ్రామ సచివాలయం పరిధిలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారు. తిమ్మాపురం గ్రామం నందు 31-12-2024 న ఉదయం 9:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పి. నారాయణపురం సచివాలయం ముందు నిర్వహిస్తారు. చోళసముద్రం నందు 2-1-2025 న ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 వరకు పంచాయతీ కార్యాలయం నందు మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహాశీల్దార్ సూరి ప్రతాప్ యాదవ్ తెలియజేశారు

## తెలుగుదేశం పార్టీ యాప్ టాపర్లను అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత





త్మకూరు, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

తెదేపా ఇంటింటా సభ్యత్వ నమోదును టీడీపీ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వారిలో 14మంది క్రియాశీలక సభ్యుల సేవలను ఆ పార్టీ గుర్తించింది. టీడీపీ అధిష్ఠానం ప్రశంసా పత్రాలు పంపగా వారందరిని ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించారు. సోమవారం రోజున అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రశంసా పత్రాలను నాయకులకు అందజేశారు. గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రతి పక్షాలపై పెట్టిన అక్రమ కేసులును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారని ఈ సందర్భంగా సునీత అన్నారు. తెలుగుదేశం పార్టీకి, ప్రజలకు వారధిగా నిలిచే టీడీపీ యాప్ ను వీరంతా వినియోగించి ప్రజలను సోషల్ మీడియా పోస్టులతో చైతన్యవంతులని చేసి పార్టీని గెలిపించారన్నారు. అయితే ఇప్పటి వరకు మీరు చేసిన సేవల కంటే.. ఇక నుంచి చేయాల్సిందే ఎక్కువ ఉందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పైన జరుగుతున్న దుష్ప్రచారాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు, నిజాలని ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన టీడీపీ యాప్ ను ఉపయోగించి ఎప్పటికప్పుడు మన పార్టీ కార్యక్రమాల్ని, మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అంతే కాకుండా యాప్ సభ్యుల రిజిస్ట్రేషన్లని పెంచడంలో చొరవ చూపాలన్నారు. రాష్ట్రపార్టీ నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఆలకుంట వెంకటనారాయణ, రాచానపల్లి.ఎడపల్లి.మంజు, మాజీ సర్పంచ్ కొమలపాటి శశాంక్, తక్కెళ్ల చంద్రబాబు, డి.వెంకటేశు, నీరుగంటి హేమాద్రి, రాఘవేంద్ర నాయుడు, మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, బీరే విజయ, శీలం ఫణింద్ర, వరిమడుగు మోహన్, ఉపేంద్ర చౌదరి, సాకే గోపాల్, బత్తల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి ఇన్ఫెక్షన్కు గురి అయిన ఆటో డ్రైవర్ బోయ శివ న్యాయం చేయండి

అనంతపురం, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆటో డ్రైవర్ బోయ శివకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించిన ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, తరిమెల జై భీమ్ రామాంజనేయులు, %వీ ా ఖీ% రాష్ట్ర అధ్యక్షుడు జెన్నే చిరంజీవి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనిగల రామాంజి, యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి వన్నూరు స్వామి, రాప్తాడు నరసింహులు, లక్ష్మీనారాయణ, సూరి, తిప్పేస్వామి, కరియప్ప, రవికాంత్, తదితరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామిడి మండల కేంద్రంలోని ఆరోగ్య హాస్పిటల్కు గతంలో వైద్యం కోసం వెళ్ళిన బోయ శివ కు వైద్యం వికటించి కాలికి ఇన్ఫెక్షన్ జరిగిన దుర్ఘటనకు సంబంధించి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వినోద్ కుమార్ గారికి వినతిపత్రం అందించి బోయ శివకు న్యాయం చేయాలని, ఇలాంటి దుర్ఘటనకు కారణమైన హాస్పిటల్




ను శాశ్వతంగా మూసి వేయాలని, వైద్యం చేసిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారికి సహకరిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు, పలువు-రు కుల సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లకు ప్రాధాన్యతగా పరిష్కారం చూపండి

అనంతపురం, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లకు ప్రాధాన్యతగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ గారి నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 110 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు



అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, ఎస్బి సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ అధికారులు

కూడేరు, డిసెంబర్ 3 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కలిసి మంగళవారం రోజున మరుగుదొడ్ల దినోత్సవం ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరుగుదొడ్లు వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను కచ్చితంగా



ఉపయోగించాలని బహిరంగ ప్రదేశాలలో విసర్జిస్తే వాటి వల్ల వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి

AP 4PG 10 12 2024TUESDAY qxp_Layout 1 09-12-2024 11:41 PM Page 2



## పుప్పాల గ్రామములో ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉద్యాన శాఖ పథకాలపై అవగాహన



యాడికి, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని పుప్పాల గ్రామంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉద్యాన శాఖ అధికారిని ఉమాదేవి ఉద్యాన శాఖ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ ఉద్యాన పంటలైన అరటి, మామిడి , బత్తాయి, దానిమ్మ, జామ , అల్లనేరడు, సీతాఫలం మరియు ఇతర కూరగాయలు వాటికి సంబంధించిన పథకాల గురించి ఎస్సీ ఎస్టీ రైతులకు వివరించారు, అలాగే రైతులు ప్యాక్ హౌస్ ఫారం ఫండ్ ఆర్. కె .వి. వై, ఎం.ఐ.డి.హెచ్ మరియు స్టేట్ ప్లాన్ అలాగే , హొండా స్ప్రేయర్స్ , ట్రాక్టర్ మౌంటెడ్స్ప్రేయర్స్ వంటి పథకాల గురించి కూడా తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ రైతులు ఈ పథకాన్ని వినియోగించుకోవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ త్రిపుర, రైతులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో చీమల నాగరాజ్, భార్య శివలక్ష్మి వారి చిన్న కుమార్తె కీర్తన 18వ పుట్టినరోజు శుభ సందర్భంగా అగాపే ఆశ్రమంలోని వృద్ధులందరికీ భోజనాలు సిద్ధపరిచి కుటుంబంతో కలిసి అన్నదానం చేశారు. పెద్ద కుమార్తె అంజలి, కుమారుడు ఉదయ్ కిరణ్, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, మరియు ఆశ్రమంలోని వృద్ధులు కీర్తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు యాడికి మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్యటన



యాడికి, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

తాడపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి యాడికి మండల కేంద్రంలో సాయంత్రం పర్యటిస్తారని ఈ కార్యక్రమానికి యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తెలిపారు

## రైతు సమస్యలపై వైయస్సార్సీపి పోరు బాట..



గుంతకల్లు, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా జరిగే రైతులు సమస్యలపై అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు నిర్వహించే భారీ ప్రదర్శనలో భాగంగా గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు 13వ తారీఖున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీలు, ఎంపీపీలు,ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వివిధ అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలిసినగా కోరడం జరిగింది.రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను ఎండకడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రైతుకు 20,000 పెట్టుబడి సాయం పంటల బీమా పునరుద్ధరణ తదితర డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. నియోజకవర్గ మండల స్థాయి అన్ని పక్షాలు మేధావులు రైతు సంఘాలు పాల్గొనాలి అని విజ్ఞప్తి,వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేయటం పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పోవటం జిల్లాలో కిసాన్ రైలును పునరుద్ధరించలేకపోవటం, పండ్ల తోటలను నిర్వీర్యం చేయటం తదితర అంశాలపై ర్యాలీగా వెల్లి కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వటం జరుగుతుంది.కాబట్టి అందరూ పాల్గొని విజయవంతం చేయవలిసినగా గుంతకల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు తెలపడం జరిగింది..




## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల అవలంబిస్తున్న తీరుపై సీపీఐ నిరసన



కూడేరు, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

కూడేరు లో కేంద్ర రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వాలు రైతుల పట్ల అవలంబిస్తున్న విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో

సోమవారం అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు,ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి జె,మల్లి కార్జున మాట్లాడుతూ

రైతులపై భాష్ప వాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని ఆవేదన వ్యక్తం చేయడం జరిగినది, రైతులు మద్దతు ధరకు ఎం.ఎస్. పి చట్టబద్ధత కల్పించాలని పంజాబ్ రైతు సంఘాలు చేపట్టిన ధర్నాలో రైతులపై భాష్పవాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని దీనిని సిపిఐ పార్టీ ద్వారా తీవ్రంగా ఖండిస్తోందన్నారు, ఆలాగే పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతి అక్రమాలపై ప్రతిపక్ష పార్టీలు పట్టు పడుతుంటే దానికి సమాధానం చెప్పకుండా ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం పారిపోతోంది అన్నారు. గౌతమ్ ఆదాని అక్రమాలపై అమెరికా ఎఫ్ బి ఐ స్పష్టంగా నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఆ నివేదికలో 4 రాష్ట్ర లకు ముడుపులు చెల్లించినట్లు పొందు పరచడం జరిగిందన్నారు. గౌతమ్ ఆదానికి బినామీగానరేంద్ర మోడీ వ్యవహరిస్తుండడంతో కూటమి ప్రభుత్వం ఆదాని లపై అలాగే ముడుపులు తీసుకున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా భయపడుతోందన్నారు. మణిపూర్ లో అత్యాచారాలు, హత్యలు ,మానభంగాలు ఎక్కువ అవ్వడంతో శాంతిభద్రతలు క్షీణిస్తోందన్నారు.

రాష్ట్రంలో కేంద్రంలో ఒకే పార్టీ ఉంటే అభివృద్ధి చెందుతుందని బిజెపి పార్టీని గెలిపించుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి మైనారిటీలపై మారణ హోమం జరుగుతోందన్నారు. మణిపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని సిపిఐ పార్టీ గా డిమాండ్ చేస్తున్నాం అనిఅన్నారు, ఉత్తరప్రదేశ్ లో మసీదుల కింద శివాలయాలు ఉన్నాయని ప్రజల మధ్య మత ద్వేషాలు రెచ్చగొడుతున్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మందిరాలు మసీదులు యధా విధంగా ఉంచాలని చట్టం చెప్పినా బిజెపి ప్రభుత్వం మత ఘర్షణలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నది. కావున ఈ బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీగా ఈ ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు ముట్టాల. శ్రీరాములు, రమణ తదితరులు పాల్గొన్నారు

## మరుట్ల-2 లో వరస చోరీలతో బెంబేలెద్దుతున్న రైతన్నలు



కూడేరు, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని మరుట్ల-2 గ్రామంలో వరుస చోరీలతో రైతన్నలు బెంబేలెత్తినారు. ఇటీవల మరుట్ల మూడవ కాలనీ లో చోరీ ఘటన మరవకముందనే ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం కాపర్ వైర్ల చోరీ, తో రైతులు వ్యవసాయని కొనసాగించలేకపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నాడు మరుట్ల-3 లో ట్రాన్స్ఫార్మర్ల ను పగలగొట్టి అందులోని కాపర్ వైర్ ని చోరీ చేసిన ఘటన మరొక ఉందనే మరుట్ల-2 లో డిసెంబర్ 1న మూడు ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం చేసి అందులోని 100 కేజీల కాపర్ ను దొంగలించారు. ధ్వంసానికి గురైన ట్రాన్స్ఫార్మర్ పునర్దించకనే మరి అదే మరుట్ల-2 లో ఆదివారం రాత్రి మరో ట్రాన్స్ఫార్మర్ ను ధ్వంసం చేసి అందులోనే కాపర్ వైర్లను దొంగలించి దొంగ మార్కెట్లకు తరలించి సొమ్ము చేసుకోవడానికే ఈ ట్రాన్స్ఫర్ ల వరస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు స్థానిక రైతులు వాపోయారు. విద్యుత్ తీగల కు కరెంటు ఉన్న దొంగలు లెక్కచేయకుండా వరస దొంగతనాలకు పాల్పడుతున్నడంతో రైతుల దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.రైతులు మరలా ట్రాన్స్ఫార్మర్లను పునర్దరించుకోలేని ఆందోళన పరిస్థితులో ఉన్నామని రైతులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ వరుస దొంగతనాలతో దొంగలను ఏమీ చేయలేని నిస్సాయి స్థితిలో ఉన్నట్లు సమాచారం, మరుట్లలోని తోటలు సాగు చేస్తున్నటువంటి రైతులకు ఆ ప్రాంతం కొండ, గుట్ల ప్రాంతం కావడం వలన రాత్రి వేళల్లో రైతులు తోటల్లోకి పోలేని పరిస్థితుల్లో దొంగలు అదే అదునుగా చేసుకుని వరుస దొంగతనాలతో రైతులను భయభ్రాంతులను గురి చేస్తున్నారు. రైతులు తోటలకు వేసుకున్నటువంటి ట్రాన్స్ఫార్మర్ లే లక్ష్యంగా వాటిని ధ్వంసం చేసి అందులోని కాపరు వైర్లను దొంగలించి సొమ్ము చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం వరుస ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలతో రైతుల పంటలకు విఘాతం కలిగిస్తున్న దొంగలపై చర్యలు తీసుకొని రైతులను కాపాడవలసిందిగా మరుట్ల-1-2-3 కాలనీలా రైతులు మనవి చేసుకుంటున్నారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొని సమస్యను పరిష్కరించుకోండి మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు



ఆత్మకూరు, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని గొరిదిండ్ల రెవెన్యూ గ్రామ పరిధిలోని ముట్టాల గ్రామ సచివాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 11-12-2024వ తేదీన బుధవారం రోజున ఉదయం 10 గంటలకు జరుగు రెవిన్యూ సదస్సులో ప్రజల, రైతులు సమస్యల పట్ల రెవెన్యూ అధికారులు సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నిస్తారని ఆయా రెవెన్యూ గ్రామాల రైతులు ప్రజలు రెవెన్యూ సదస్సులలో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథులుగా హాజరైన రెవెన్యూ సదస్సులో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ డివిజనల్ అధికారి , మండల తహాశీల్దార్ మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొని ప్రజలు మరియు రైతుల యొక్క సమస్యలను పరిష్కరిస్తారు. కావున గొరిదిండ్ల రెవెన్యూ గ్రామ పరిధిలోని ముట్టాల పాపంపల్లి డీకే తండా వేపచెర్ల, వేపచెర్ల ఎగువ తాండ వేపచెర్ల దిగువ తండా గ్రామ ప్రజలు రైతులు హాజరై రెవెన్యూ సమస్యలను శాసనసభ్యులు మరియు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుని పోయి వారి యొక్క సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి పైన పేర్కొన్న గ్రామాల రైతులు ప్రజలు మరియు మండల తెలుగుదేశం పార్టీ కూటమిపార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు తెలియజేశారు.

## డ్రైవర్ రాఘవ కుటుంబ సభ్యులను పరామర్శించిన రజక సంఘం నాయకులు



శింగనమల, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

నార్పల, మండల కేంద్రం అయిన నార్పలకు చెందిన డ్రైవర్ రాఘవ శనివారం రాత్రి నుండి అదృశ్యం కావడంతో సోమవారం ఉదయం రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య తదితరులు రాఘవ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవ శనివారం రాత్రి 7 గంటలకు కొందరు బెదిరించడంతో రాఘవ ఇంటి నుండి వెళ్లిపోయాడు అని ఇంతవరకు ఆచూకీ దొరకలేదు నార్పల గ్రామంలో కొంతమంది వ్యక్తులు రాఘవను బెదిరించి దౌర్జన్యం చేసి అప్పులు చేసి నిర్మించుకున్న కాంప్లెక్స్ లో తన ప్రమేయం లేకుండానే తాము చెప్పిన వారికే రూములు ఇవ్వాలని కొంతమంది బెదిరించారు ఆ బెదిరింపులకు భయపడి రాఘవ వెళ్లిపోయాడని ఇంతవరకు కనపడలేదు. రాఘవ ఏమైనా చేసుకుంటే వారి కుటుంబ సభ్యులకు దిక్కు ఎవరని ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి బెదిరింపులు సమంజసం కాదని ఇప్పటికైనా దౌర్జన్యపరులపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య డిమాండ్ చేశారు. నిరుపేద అయిన ఆ రజక కుటుంబాన్ని నార్పల మండల ప్రజలందరూ అండగా నిలవాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సివిహరి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు సి నాగప్ప జిల్లా జాయింట్ సెక్రెటరీ నారాయణప్ప నార్పల గౌరవాధ్యక్షులు పెద్ద బయన్న చిన్న బయన్న పాపన్న భాస్కర్ శేఖర పెద్దన్న అదెప్ప సిపిఐ మండల కార్యదర్శి గంగాధర సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య పెద్దన్న తదితరులు పాల్గొన్నారు...

## ప్రతిష్టాత్మకంగా టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం



అనంతపురం, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు ఒకటావ వ డివిజన్ నందు తెలుగుదేశంఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ అన్న గారి ఆదేశాల మేరకు మంచి నాయకత్వం లక్షణాలు కల దాసరి రాము ఆధ్వర్యంలో సభ్యత్వం కార్యక్రమాన్ని ఛాలెంజ్ గా తీసుకుని నిజమైన స్థానిక నాయకులను గుర్తించి,వారిని గౌరవించి అందరూ సమానంగా కలసి పనిచేయాలని మంచి ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం ఇంటింటికీ తిరిగి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘీబావంతెలిపినవారు 1 డివిజన్ మాజీ కార్పొరేటర్ చంద్రమౌళి, నగర అధికార ప్రతినిధి జనార్ధనరెడ్డి, సీనియర్ నాయకులు గుడిపుటి శ్రీనివాసులు, స్టోర్ డీలర్ చందుబాషా, వైకుంఠం రమణ,రాజా నాయుడు,షేక్ మబ్బున్నిసా,బోయ నగేష్, వడ్డే నాగరాజు, షేక్ ముబారక్, చిన్ని, దుర్గా,మాలిక్, రాము, ఆశాద్, .ముబారక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అరవకూరు లో కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు.



కూడేరు, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

కూడేరుమండల పరిధిలోని అరవకూరు తెలుగుదేశం పార్టీ నాయకుడు కురుబ అంజి కూతురు కుమారుడు కేశఖండన కార్యక్రమాన్ని సోమవారం రోజున వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డిపల్లి గుండా శివయ్య, టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు, మండల టిడిపి నాయకులు పుట్టా నరేష్, అరవకూరు గ్రామ తెదేపా అధ్యక్షులు శ్రీరాములు, బండి సంగప్ప, అంతర్గంగా వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి ఇన్ఫెక్షన్కు గురైన ఆటో డ్రైవర్ శివకు న్యాయం చేయండి..



పామిడి, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆటో డ్రైవర్ బోయ శివకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించిన ప్రజా సంఘాల నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామిడి మండల కేంద్రంలోని ఆరోగ్య హాస్పిటల్కు గతంలో వైద్యం కోసం వెళ్ళిన బోయ శివ కు వైద్యం వికటించి కాలికి ఇన్ఫెక్షన్ జరిగిన దుర్ఘటనకు సంబంధించి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వినోద్ కుమార్ కి వినతిపత్రం అందించి బోయ శివకు న్యాయం చేయాలని, ఇలాంటి దుర్ఘటనకు కారణమైన హాస్పిటల్ ను శాశ్వతంగా మూసి వేయాలని వైద్యం చేసిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారికి సహకరిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, తరిమెల జై భీమ్ రామాంజనేయులు, %వీ నా ఖీ% రాష్ట్ర అధ్యక్షుడు జెన్నే చిరంజీవి, ఏపీ ఎమ్మార్పిఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనిగల రామాంజి, యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి వన్నూరు స్వామి, రాప్తాడు నరసింహులు, లక్ష్మీనారాయణ, సూరి, తిప్పేస్వామి, కరియప్ప, రవి కాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది..

## టవీ శాఖకు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలు ఆవిష్కరణ




పుట్టపర్తి, డిసెంబర్ 9 (అనంత ప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా అటవీశాఖ, "అడవికి నిప్పు %-% మనిషికి ముప్పు" అను నినాదంతో డిసెంబర్ నుండి మే మాసంతం వరకు సుమారు ఐదు నుండి ఆరు నెలలు పాటు అడవులు అగ్ని ప్రమాదమునకు గురి కాకుండా శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి ఆటవీశాఖాధికారి శ్రీ టి. చక్రపాణి గారు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ జిల్లాలో అడవికి ఆనుకొని ఉన్న 368 గ్రామాలలో గొర్రెలకాపరులు, పశువుల కాపరులకు, అడవికి ఆనుకొని ఉన్న రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించినారు. ఇందులో బాగంగా జిల్లా నందు అడవికి అగ్ని ప్రమాదాలను నిషేదించడానికి పోస్టర్ రూపంలో అవగాహన సదస్సులు నిర్వహించుటకు ఈ రోజు ఉదయం 10.30 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్రీ %టి.వా%. చేతన్ కుమార్ మరియు జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ కుమార్ వారి ఆధ్వర్యం లో అటవీశాఖ వారు "అడవికి నిప్పు %-% మనిషికి ముప్పు" అను పోస్టర్ ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విడుదల చేశారు. బుక్కపట్నం ఆటవీక్షేత్రాధికారి శ్రీమతి యామిని సరస్వతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్ర నాయక్, ఫారెస్ట్ బీట్ అధికారులు రాహుల్, రమణ రెడ్డి, మహదేవప్ప, చిన్నప్పయ్య, ప్రదీప్ తేజ, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంట గెలిచి రచ్చ గెలవాలి
## - గురువింద తన నలుపెరుగని చందంగా ఓ వామపాక్ష పార్టీ




ఉరవకొండ, డిసెంబర్ 9 (అనంత ప్రభ)
సాధారణంగా ఎవరైనా ఇంట గెలిచి రచ్చ గెలవాలి అని పెద్దలు చెబుతుంటారు. అలాగే గురువిందకు తన నలుపెరుగని చందంగా వామపక్ష పార్టీ నైజంగా మారటంతో పెద్ద ఎత్తున విమర్శలమూట కొట్టుకుంటుంది. అనంతపురం బళ్ళారి ప్రధాన రహదారుల్లో కొందరు కబ్జాకు పాల్పడినట్లు ఆరోపిస్తూ ఫిర్యాదులు చేసిన ఓ వామపక్ష పార్టీ నేతలు పంచాయతీ స్థలాన్ని కబ్జా చేసి ఏకంగా కార్యాలయాన్ని నిర్మించినారు. సరి కదా పెన్నహోబిలం దేవస్థాన పరిధిలో శుభ్రత పాటించటం లేదని విమర్శలు గుప్పిస్తూ ఆ వామపక్ష పార్టీ కౌలు రైతు సంఘం ముసుగులో ప్రకటనలు గుప్పించటం ఫిర్యాదులు చేయటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారి పార్టీ కార్యాలయం ముందు అపరిశుభ్రత తాండవిస్తోంది చెత్త తొలగింపు ప్రకటనలు ముందు చేసి, వాటిని శుభ్రం చేయించి తర్వాత ప్రకటనలు ఇవ్వాలి అప్పుడు ఎవరైనా హర్షిస్తారు. కబ్జాదారులు పంచాయతీ అధికారి అయినా, వామపక్ష పార్టీ నాయకులైన, ఇతర పార్టీలకు చెందిన నాయకులైన రెవెన్యూ పంచాయతీ చట్టాల్లో ఒకే చర్యలు తీసుకుంటారు. పంచాయతీ రెవెన్యూ స్థలాల కబ్జాలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## టీవీ సీరియల్ నటీనటులకు అవార్డులు అందజేసిన కోటేగంటి నబి రసూల్




తాడిపత్రి , డిసెంబర్ 9 (అనంత ప్రభ)
తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లో రవీంద్ర భారతి నందు తెలుగు రెండు రాష్ట్రాల సినిమా మరియు టీవీ సీరియల్ నటీనటులకు వారి ప్రతిభను గుర్తించి స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ 29 వ గోల్డెన్ స్క్రీన్ అవార్డు ఫంక్షన్ కి ఫౌండర్ చైర్మన్ కెవి గిరిరాజు ఆహ్వాన మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సినిమా టీవీ నటీనటునకు అవార్డులు అందజేసిన బి. ఎన్. రెడ్డి ఫిల్మ్స్ అధినేత బాణా నాగేశ్వర్ రెడ్డి ఆయనతోపాటు 20 సంవత్సరముల కాలం ప్రయాణం చేసినందుకు ఈ అవకాశం వచ్చినది. నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కోటేగంటి నబి రసూల్. కొంతమంది నటీనటులకు నా చేతుల గుండా అవార్డులు ఇచ్చే అవకాశం దక్కినది.

## గర్భవతి మహిళలు కు భోజనం వడ్డించిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



శింగనమల, డిసెంబర్ 9 (అనంత ప్రభ)
బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తనిఖీ చేశారు. ప్రతి నెల 9వ తేదీన ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం కింద గర్భిణీ స్త్రీలకు అందించే భోజన పథకాన్ని గత ప్రభుత్వం నిలిపివేయడంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే స్వచ్ఛందంగా పసుపుల బ్రదర్స్ వారి సహకారంతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ బుక్కరాయసముద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు భోజనం వసతి తిరిగి ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఆసుపత్రిలో కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరగా ఆస్పత్రిలోని ఖాళీ స్థలాలను పరిశీలించి కమిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కు వైద్యసేవలు అందించే విషయంలో చాలా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేసి, ఖరీదైన వైద్య సేవలు ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రోగులకు వైద్యం అందించే విషయంలో ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని ఆసుపత్రిలోని వైద్యులను, అధికారులను కోరారు.

## మనసున్న మారాజు పేదల పాలిట పెన్నిధి ఉరవకొండ సిఐ చిన్న గౌస్
## నిన్న రక్తదానం... నేడు 300 మంది గర్భిణీలకుఅన్నదానం



ఉరవకొండ, డిసెంబర్ 9 (అనంత ప్రభ)
పేదల పాలిట పెన్నిధి, సేవా తత్పరత కలిగిన ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ అధికారి చిన్న గౌస్ కు మనసున్న మారాజుగా ప్రజల్లో ముద్ర పడింది. సేవకు ఆయన ప్రతిరూపం అని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అటు క్లాస్ ఇటు మాస్ ప్రజల్లోమంచి ఫాలోయింగ్ఉంది.
యువతను ప్రేరణ కలిగించడంలో ఆయన దిట్ట. పోలీస్ అమరవీరుల సంస్కరణ సభలో భాగంగా ఆయన పిలుపుతో పెద్ద ఎత్తున స్పందించిన యువత, విద్యార్థి సంఘాలు పోటా పోటీగా వచ్చి రక్తదాన సేవలు అందించారు. ఇది ఇలా ఉంటే గర్భిణీలు పోషక ఆహారం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో వజ్రకరూరు మండలంలో సోమవారం 300 మంది గర్భిణీ స్త్రీలకు అన్నదానం ఏర్పాటు చేసి తన ఉదారత చాటుకున్నారు. ఒకవైపు రక్తదానం చేయించటం మరోవైపు అన్నదానం ఏర్పాటు చేసి చేయించి సేవలకు ప్రతీకగా నిలుస్తున్నారు.
- ఉరవకొండలో జైనబ్బీ దర్గాలో సైతం వంతు విరాళం అందజేశారు. ఉరవకొండ ప్రజలు ఒకసారి అభిమానించిన వ్యక్తిని రెండోసారి అభిమానించరు. సిఐ చిన్న గౌస్ నిబద్ధత పట్ల గతంలో చూపిన అభిమానాన్ని రెండవసారి బదిలీపే వచ్చినప్పటికీ చెక్కుచెదరలేదు- మితిమీరిన ట్రాఫిక్ ఇబ్బందులు బస్టాండును ఆర్టీసీ బస్టాండుకు మార్చిన ఘనత ఆయనకు దక్కుతుంది.
- ప్రజలతో మమేకమై సేవలందించడంలోసీఐ చిన్న గౌస్ మనసున్న పోలీసు మారాజుగా ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. సాధారణంగా ప్రజలకు నెగిటివ్ ఇమేజ్ ఉంటుంది. అయితే సీఐ చిన్న గౌస్ ఆ నెగటివ్ ఇమేజ్ ను తొలగించి మెరుగైన పోలీస్ సేవలు అందిస్తున్నారు. అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం ఆవలంబిస్తున్న వ్యతిరేక విధానాల చర్యలకు నిరసన కార్యక్రమం



తాడిపత్రి , డిసెంబర్ 9 (అనంత ప్రభ)
ఈరోజు తాడిపత్రి పట్టణంలో గల గాంధీ సర్కిల్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) ఆధ్వర్యంలోరైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం ఆవలంబిస్తున్న వ్యతిరేక విధానాల చర్యలకు నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా
సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ!
రైతులపై భాష్ప వాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య రైతులు మద్దతు ధరకు (ఎంఎస్ పి )చట్టబద్ధత కల్పించాలని పంజాబ్ రైతు సంఘాలు చేపట్టిన ధర్నాలో రైతులపై భాష్పవాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని దీనిని సిపిఐ పార్టీ ద్వారా తీవ్రంగా ఖండిస్తున్నము.
ఆలాగే పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతి అక్రమాలపై ప్రతిపక్ష పార్టీలు పట్టు పడుతుంటే దానికి సమాధానం చెప్పకుండా బి జెపి పార్టీ పారిపోతోంది అన్నారు. గౌతమ్ ఆదాని అక్రమాలపై అమెరికా ఎఫ్ బి ఐ స్పష్టంగా నివేదిక ఇవ్వడం జరిగినది. ఆ నివేదికలో 4 రాష్ట్ర లకు ముడుపులు చెల్లించినట్లు పొందు పరచడం జరిగిందన్నారు. గౌతమ్ ఆదానికి బినామీగా నరేంద్ర మోడీ వ్యవహరిస్తుండడంతో కూటమి ప్రభుత్వం ఆదాని లపై అలాగే ముడుపులు తిచుకున్నవారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా భయపడుతోందన్నారు. మణిపూర్ లో అత్యాచారాలు, హత్యలు ,మానభంగాలు ఎక్కువ అవ్వడంతో శాంతిభద్రతలు క్షీణిస్తోందన్నారు.
రాష్ట్రంలో కేంద్రంలో ఒకే పార్టీ ఉంటే అభివృద్ధి చెందుతుందని బిజెపి పార్టీని గెలిపించుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి మైనారిటీలపై మారణ హోమం జరుగుతోందన్నారు. మణిపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నాం.
ఉత్తరప్రదేశ్ లో మసీదుల కింద శివాలయాలు ఉన్నాయని ప్రజల మధ్య మత ద్వేషాలు రెచ్చగొడుతున్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మందిరాలు మసీదులు యధా విధంగా ఉంచాలని చట్టం చెప్పినా బిజెపి ప్రభుత్వం మత ఘర్షణలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నది. కావున ఈ బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీగా ఈ ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ నాయకులు శ్రీరాములు రామాంజనేయులు వృత్తిదారుల సంఘం నియోజకవర్గ కార్యదర్శి సాలు వేముల సూరి నాగేంద్ర ఏఐటీయూసీ నాయకులు ఉమా గౌడ్ రవికుమార్ రమణ రామకృష్ణ నాగేష్ కృష్ణ నాయక్ సంజన అబ్రహాం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు







## వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం



మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

%ఒత్తిడి
మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి
బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం
నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి
బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...
బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

## డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు
1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.

# బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్‌లో ఇస్మార్ట్ పోరి సెగలు.. అక్కడ ముడి విప్పిందో అంతే!



తెలుగు సినీ పరిశ్రమలో కన్నడ భామల హవా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అనుష్క శెట్టి, రష్మిక మందన్న, అషికా రంగనాథ్, శ్రీలీల, ప్రియాంక మోహన్ తదితరులు టాలీవుడ్‌ను ఏలుతున్నారు. ఈ కోవలోకే వస్తారు నభా నటేష్. చూడచక్కని అందం, మెస్మరైజింగ్ లుక్‌తో తెలుగు ప్రక్షకులకు బాగా దగ్గరయ్యారు నభా. అయితే ఏమైందో ఏమో కానీ ఈ ముద్దుగుమ్మ తెలుగు సినిమాలలో కనిపించడం లేదు

11 డిసెంబర్ 1995న కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక పట్టణం శృంగేరీలో జన్మించారు నభా నటేష్. ఉడిపిలోని ఎన్ఎంఏఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ పూర్తి చేశారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత మోడలింగ్ వైపు వచ్చిన నభా.. భరత నాట్యం, వెస్ట్రన్ డ్యాన్స్‌లలో ప్రావీణ్యం సంపాదించారు. ప్రకాష్ బెలావడి అనే జాతీయ అవార్డ్ అందుకున్న దర్శకుడు ఈమె కెరీర్‌ను మలుపు తిప్పి సినీ జీవితం వైపు బలమైన అడుగులు వేయించారు.

19 ఏళ్ల వయసులో కన్నడ అగ్ర కథానాయకుడు శివ రాజ్ కుమార్ హీరోగా వచ్చిన వజ్రకాయలో హీరోయిన్‌గా నటించే అవకాశాన్ని అందుకున్నారు నభా నటేష్. ఈ సినిమా ఏకంగా 100 రోజులు ప్రదర్శింపబడటంతో పాటు వసూళ్ల వర్షం కురవడంతో తొలి చిత్రంతోనే నభా నటేష్ లక్కీ హ్యాండ్ అనిపించుకున్నారు. తర్వాత సాహెబాలో నటించిన నభా నటేష్ .. 2018లో సుధీర్ బాబు హీరోగా వచ్చిన నన్ను దోచుకుందువటే మూవీ ద్వారా తెలుగు వారిని పలకరించారు.

తన క్యూట్ లుక్స్, నటనతో టాలీవుడ్ డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కళ్లలో పడిన నభా నటేష్ .. ఆయన దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్‌లో ఛాన్స్ అందుకున్నారు. ఇందులో నటన, డ్యాన్స్, డైలాగ్‌లలో ఇరగదీసిన నభా నటేష్ ఇస్మార్ట్ పోరి అనిపించుకున్నారు. రాబోయే రోజుల్లో ఈ ముద్దుగుమ్మ దున్నేస్తారని అంతా అనుకున్నారు. ఆ తర్వాత నభా నటేష్ చేసిన డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో, డార్లింగ్ వంటి చిత్రాలు ఫ్లాప్ అయ్యాయి.

ఫ్లాప్స్ వచ్చినా హీరోయిన్లు ఎక్కడో ఒక చోట కనిపిస్తారు. కానీ దాదాపు ఏడాది పాటు నభా నటేష్ కనిపించకపోవడంతో ఆమెకు ఏమైందా అని అభిమానులు షాక్ అయ్యారు. తనకు యాక్సిడెంట్ జరిగిందని.. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో కొన్ని సర్జరీలు కూడా చేయాల్సి వచ్చిందని స్వయంగా నభా నటేష్ సోషల్ మీడియా ద్వారా చెప్పడంతో అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదం కారణంగా శారీరకంగా, మానసికంగా ఎంతో బాధను అనుభవించానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభూలో హీరోయిన్‌గా నటిస్తున్న నభా నటేష్ ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఆమె తరచుగా తన వ్యక్తిగత వివరాలు, సినిమాల డిటెయిల్స్‌ను అప్‌డేట్ చేస్తుంటారు. తాజాగా బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్ డ్రెస్‌లో డీప్ నెక్ అందాలను చూపిస్తూ ఆమె చేసిన ఫోటో షూట్ కుర్రాళ్లకు సెగలు రేపుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంకేందుకు ఆలస్యం మీరూ ఓ లుక్కేయండి.




# అక్కినేని కోడలా మజాకా.. నేషనల్ లో కాదు.. ఇంటర్నేషనల్ లెవెల్ లో..!



శోభితా ధూళిపాళ్ల.. ఈ అమ్మడు పేరు తెలియని సిని ప్రియులుండరు. ఒకప్పుడు నటిగా, తెలుగు అమ్మాయిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. ఇటీవల అక్కినేని నాగ చైతన్యతో ఎంగేజ్ మెంట్ చేసుకుని అక్కినేని కోడలిగా పరిచయమయ్యింది. ఈ ఎంగేజ్ మెంట్ తరువాత శోభితా మోస్ట్ పాపులర్ సెలబ్రిటీగా గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ అమ్మడుపై మరింత ఫోకస్ పెరిగింది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఓ ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ అయింది. స్టేట్ లెవల్, నేషనల్ లెవల్ ఫిల్మీ అవార్స్ కో కాదు. ఇంటర్నేషనల్ అవార్డుకు నామినేట్ అయింది. ఇంతకీ అక్కినేని కోడలు ఏ అవార్డుకు నామినేట్ అయ్యిందంటే?

బాలీవుడ్ మూవీతో ఫేమస్ అయినా శోభిత వాస్తవానికి తెలుగు అమ్మాయే. కాలేజ్ డేస్ లోనే మోడలింగ్ లోకి అడుగుపెట్టింది శోభిత. ఇండియాలో ప్రముఖ మోడల్స్ శోభిత పేరు తెచ్చుకుంది. శోభిత బ్యూటీ కంటెస్ట్ ల్లో పాల్గొని పలు టైటిట్ లను సొంతం చేసుకుంది. ఆ తరువాత నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది శోభిత. తొలిసారి విక్కీ విశాల్ హీరోగా అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రూపొందిన 'రామన్ రాఘవ్ 2.0' మూవీలో నటించింది. ఆ తర్వాత 'చెఫ్','కళాకంది'అనే హిందీ చిత్రాల్లో తన నటనతో మెప్పించింది. తరువాత అడివి శేష్ హీరోగా నటించిన 'గూఢచారి'తో టాలీవుడ్ అడుగుపెట్టింది శోభితా. మేడ్ ఇన్ హెవెన్, ది నైట్ మేనేజర్, మేజర్ మూవీస్ తో తెగ పాపులారిటీ సంపాదించుకుంది.

ఇదెలా ఉంటే.. శోభిత దూళిపాళ్ల.. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ఎమ్మీ అవార్డుల నామినేషన్స్ లో నిలిచింది. ఈ ఏదాడి ఎమ్మీ అవార్డులను ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అందజేస్తుంది. 52వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల ఈవెంట్ యూఎస్‌లోని న్యూయార్క్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్ కు ఇండియన్ కమెడియన్, నటుడు వీర్ దాస్ తొలిసారి వ్యాఖ్యతగా వ్యవహరించనున్నారు. 14 విభాగాల్లో అందజేసే ఈ అవార్డు కోసం ఈ ఏడాది 21 దేశాల నుంచి 56 మంది నామినేషన్స్‌లో ఉన్నారు.

అనిల్ కపూర్, ఆదిత్య రాయ్ కపూర్, శోభితా ధూళిపాళ్ల నటించిన వెబ్ సిరీస్ 'ది నైట్ మేనేజర్' .. ఎమ్మీ అవార్డ్స్ 2024 లో బెస్ట్ డ్రామా సిరీస్ విభాగంలోనామినేట్ అయ్యింది. ఈ సిరీస్ లెస్ గౌట్టెస్ డి డైయు (డ్రాప్స్ ఆఫ్ గాడ్) (ఫ్రాన్స్), ది న్యూస్ రీడర్ - సీజన్ 2 (ఆస్ట్రేలియా), ఐయోసి ఎల్ ఎస్పియా అర్రెపెంటిడో - సీజన్ 2 (అర్జెంటీనా)లు ఈ అవార్డు కోసం పోటీపడుతున్నాయి. మరోవైపు.. 14 కేటగిరిలలో భారత్ నుంచి ఎన్నికైన.. మొదటి సిరీస్ గా రికార్డ్ సృష్టించింది. దీంతో చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ డ్రామా సిరీస్ కు అవార్డు దక్కుతుందో లేదో చూడాలి.

# 'కిస్సిక్' రెమ్యునరేషన్ .. అన్ని కాంట్రవర్సీలకు ఇచ్చిపడేసిన శ్రీలీల



భారతీయ చిత్ర పరిశ్రమలో స్పెషల్ సాంగ్స్ కి ఒక సెపరేట్ లీగ్ ఉంటుంది అని చెప్పాలి. పలు సినిమాలకి హైప్ ని ఇచ్చేది కూడా దాదాపు పాటలే అని చెప్పడంలో కూడా ఎలాంటి సందేహం లేదు. ఇపుడు వస్తున్న పలు భారీ చిత్రాల్లో దాదాపు ఐటెం సాంగ్ లేకుండా ఆ మూవీ పూర్తి కావడం లేదు. అలా ఇపుడు మొత్తం పాన్ ఇండియా ఆడియెన్స్ ఓ రేంజ్ లో ఎదురు చూస్తున్న సినిమా ఏదన్నా ఉంది అంటే అది ఖచ్చితంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సెన్సేషనల్ సీక్వెల్ చిత్రం పుష్ప 2 అని చెప్పొచ్చు.

దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమా కోసం టాలీవుడ్‌తో పాటు యావత్ భారతదేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. అల్లు అర్జున్, సుకుమార్, దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ అంటే అదిరిపోయే సాంగ్స్‌కి పెట్టింది పేరు. ఇక సుకుమార్ అంటే ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్ . ఓ రకంగా అల్లు అర్జున్ ని పాన్ ఇండియా ఆడియెన్స్ కి రీచ్ అయ్యేలా చేసింది ఈ పాటలే అని చెప్పాలి. ఇలా పుష్ప 1 లో ఊ అంటావా సాంగ్ పాన్ ఇండియా సినిమాని షేక్ చేస్తే ఇపుడు పార్ట్ 2 కి కిస్సిక్ అనే సాంగ్ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.

ఈ సాంగ్ లో టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల మెరిసింది. కిస్సిక్ సాంగ్ కోసం శ్రీలీల కంటే ముందు చాలా మంది హిందీ హీరోయిన్స్ పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఫైనల్ గా మేకర్స్ మాత్రం శ్రీలీల దగ్గర ఆగారు. బాలీవుడ్ బ్యూటీలను కూడా పక్కనపెట్టి శ్రీలీలనే ఈ ఆఫర్ వరించడం వెనుక రీజన్ ఏంటని సినీ వర్గాలు చర్చించుకున్నాయి. ఇందులో తేలింది ఏంటంటే ఆమె చాలా తక్కువ రెమ్యునరేషన్ తీసుకోవడమేనట. బాలీవుడ్ స్టార్ హీరోయిన్లు జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్ లు 3 కోట్లు, 4 కోట్లు అడిగితే శ్రీలీలా మాత్రం కేవలం 1 కోటికే ఐటెం సాంగ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

పైగా శ్రీలీల ఇన్నేళ్ల కెరీర్ లో మొదటిసారి ఐటెం సాంగ్ ని కూడా ఒప్పుకోవడం అది కూడా అల్లు అర్జున్ వంటి స్టార్ హీరో పక్కన కావడంతో సినిమాకు బూస్ట్ వచ్చింది. ఇపుడు ఈ రెండు అంశాలపై కూడా శ్రీలీల క్లారిటీ ఇచ్చింది. శ్రీలీల ఈ సాంగ్ కోసం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదట. ప్రస్తుతానికి జీరో రెమ్యునరేషన్ తోనే సాంగ్ ని చేసింది అని తేలిపోయింది. ఇక దీనితో పాటుగా అసలు ఐటెం సాంగ్ ఎందుకు ఓకే చేసిందో కూడా రివీల్ చేసింది.

తనకి చాలా ఐటెం సాంగ్స్ చేయమని ఆఫర్స్ వచ్చాయని.. కానీ అవన్నీ రిజెక్ట్ చేసి పుష్పకి మాత్రమే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పింది. ఇదెందుకు అంటే పుష్ప 2 సాంగ్ మాత్రం తనకి మామూలు సాంగ్ లా అనిపించలేదట. అందుకే ఈ సాంగ్‌కి వెంటనే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పుకొచ్చింది. ఈ లెక్కన కిస్సిక్ సాంగ్ మాత్రం శ్రీలీలని గట్టిగానే ఎగ్జైట్ చేసింది అని చెప్పాలి. కానీ తనకి మాత్రం సమంతకి వచ్చిన రేంజ్ మార్కులు ఇంకా పడలేదు. మరి చూడాలి ఫుల్ సాంగ్ వచ్చాక ఎలా ఉంటుంది అని అనేది.

# దేవకీ నందన వాసుదేవ రివ్యూ అండ్ రేటింగ్

ఈ కథ పురాణాల నుంచి కొన్ని పాత్రలను, థీమ్ ని ఆధారంగా చేసుకొని సెటప్ చేయబడింది. కంసరాజు(దేవదత్త నాగ్) మహా క్రూరుడు తనకి ఎవరు ఎదురెళ్ళినా, వెళ్లాలనే ఆలోచన వచ్చినా కూడా వారికి చివరికి మిగిలేది మరణమే. అలాంటి వాడికి ఓ రోజు కాశీలో మరణగండం అది కూడా అతని సొంత చెల్లెలు మూడో సంతానం వల్ల కలిగే బిడ్డ మూలాన జరుగుతుంది అని చెబుతాడు. అంతే దీనితో కోపంతో ముందు తన చెల్లెలి భర్తని క్రూరంగా చంపేస్తాడు.

దీనితో తన చెల్లెలి భర్తకి తమ్ముడు.. కంసరాజుపై పెట్టిన పోలీసు కేసుతో 21 ఏళ్ళు తాను జైల్లో ఉండాల్సి వస్తుంది. ఈ 21 ఏళ్ల గ్యాప్ లో తనని చంపే మూడో సంతానం పుడుతుందా? అది ఏ రూపంలో ఉంటుంది. ఈ సమయంలో సత్య (మానస వారణాసి) ఎవరు? తనతో కృష్ణ(అశోక్ గల్లా) ప్రేమలో ఎలా పడతాడు? జైల్లో నుంచి బయటకి వచ్చిన కంసరాజుకి కృష్ణ దగ్గరవుతాడు. కంసరాజుకి కృష్ణకి ఏమన్నా సంబంధం ఉంటుందా? కంసరాజు చెల్లెలు దాచిన రహస్యం ఏంటి? చివరికి కంసరాజు మరణిస్తాడా లేదా? అనేవి సినిమాలో అసలు కథ.

ఇటీవల టాలీవుడ్ సహా సౌత్ నుంచి వస్తున్న మైథలాజి టచ్ ఉన్న చిత్రాలకి ఎలాంటి ఆదరణ దక్కుతుందో చూస్తున్నాం. ఈ దేవకీ నందన వాసుదేవ కూడా ఇదే కోణంలో అది కూడా సెన్సేషనల్ హిట్ హను మాన్ ని అందించిన దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథతో వచ్చింది. అయితే ఇది మాత్రం ఆ మిగతా సినిమాల తరహాలో ఆకట్టుకోవడంలో విఫలం అయ్యిందని చెప్పడంలో సందేహం లేదు.

ట్రైలర్ లో చూపినట్టుగా ఓ ఇంట్రెస్టింగ్ స్టార్ సినిమాలో కూడా మొదలవుతుంది. దీనితో ఆడియెన్స్ లోనూ చూడాలన్న ఆసక్తి కూడా పెరుగుతుంది. కానీ మెల్లగా సినిమాలో ప్రొసీడింగ్స్ చూస్తూ ఉంటే మాత్రం నీరసం రాక మానదు. సినిమాలో నడుస్తున్న కథనం కారణంగా కొన్ని సీన్స్ ఓవర్ డ్రమాటిక్ గా చాలా అవుట్ డేటెడ్ గా కనిపిస్తాయి. వీటితో సినిమా చూస్తున్నంతసేపు పరమ బోరింగ్ ఫ్లిక్ చూస్తున్న అనుభూతి కలుగక మానదు. అయితే ఈ తరహా సినిమాలో మరీ అన్నీ బోరింగ్ ఎలిమెంట్సేనా అంటే కొన్ని ట్విస్ట్ లు మాత్రం బాగున్నాయి. ముఖ్యంగా ఇంటర్వెల్ బ్లాక్ అండ్ క్లైమాక్స్ బ్లాక్ బాగా అనిపిస్తాయి.

సినిమాలో నటీనటుల ఎంపిక, కొందరి ఓవర్ యాక్షన్ లు అయితే అసలేం సినిమా తీశారు అనిపిస్తుంది. యువ హీరోలు మాస్ ఇమేజ్ కోసం తమకి మించిన రోల్స్ చేసినట్టుగా కూడా అశోక్ గల్లా పాత్ర చూస్తే అనిపిస్తుంది. సినిమాలో ఓవర్ డైలాగులు అనవసరం అనిపిస్తాయి. లైన్ లో మాత్రమే పస ఉంది కానీ కథనం నడిపిన తీరు మాత్రం దారుణంగా అనిపిస్తుంది. దర్శకుడు ఈ విషయంలో మరిన్ని జాగ్రత్తలు వహించాల్సింది. ఇంకా సినిమాలో లవ్ ట్రాక్ అలాగే ఎమోషన్స్ కూడా అసలు వర్కౌట్ కావు. ఒక మూస ధోరణిలో పాత చింతకాయ పచ్చడి సినిమా చూస్తున్న భావన ఈ సినిమా చూస్తున్నంతసేపు ఆడియెన్స్ మైండ్ లో రన్ అవుతుంది.

నటీనటుల విషయానికి వస్తే.. 'హీరో' అనే సినిమాలో డీసెంట్ ఎంట్రీ ఇచ్చిన అశోక్ గల్లా అందులో మంచి స్క్రీన్ ప్రెజెన్స్ తో కనిపించాడు. ఈ సినిమాలో పూర్తిగా మాస్ హీరో అయ్యిపోవాలి అని చేసే ప్రయత్నం మాత్రం సరిగ్గా సాగలేదు. తన లుక్స్ వరకు బాగున్నాయి. కానీ తనపై ఫైట్ సీన్స్ లాంటివి చాలా ఓవర్ గా అనిపిస్తాయి. ఓ పెద్ద బల్క్ బాడీ ఉన్న హీరోలు చేయాల్సిన ఫైట్స్ ని తనతో చేయించినట్టు అనిపిస్తుంది.

హీరోయిన్ మానస వారణాసి తన రోల్ లో హెూమ్లీ లుక్స్ లో కనిపిస్తుంది. తన నటన పర్వాలేదు కానీ ఇంకా ఇంప్రూవ్ కావాల్సి ఉంది. ఇక వీరితో పాటుగా ఆదిపురుష్ సినిమాలో హనుమంతుని రోల్ చేసిన బాలీవుడ్ నటుడు




దేవదత్త నాగే మాత్రం విలన్ గా అదరగొడతారు. ఆదిపురుష్ లో ఎంతో సౌమ్యంగా, గంభీరంగా కనిపించిన తాను ఈ సినిమాలో విలన్ గా అత్యంత క్రూరంగా విలనిజాన్ని ఉట్టి పడేలా చూపించారు. తనకి ఈ తరహా విలన్ రోల్స్ పడితే ఇంకా బాగుంటుంది ఏమో. ఇక వీరు మినహా ఝాన్సీ, దేవయాని తమ పాత్రల్లో బాగానే చేశారు. గెటప్ శ్రీను, శత్రులు నవ్విస్తారు.

సాంకేతిక వర్గానికి వస్తే .. మైథలాజికల్ టచ్ ఉన్న సినిమాలకి ఎలానో ఖర్చు ఉంటుంది. కాగా ఈ చిత్రానికి కూడా మేకర్స్ పెట్టిన ఖర్చు విజువల్స్ లో కనిపిస్తుంది. అయితే కొన్ని సీన్స్ లో వి ఎఫ్ ఎక్స్ ఇంకా నాచురల్ గా ఉండాల్సింది. అలాగే సినిమాటోగ్రఫీలో ఒక మాస్ చిత్రానికి కావాల్సిన విజువల్స్ ని అందించారు. భీమ్స్ సంగీతం పర్వాలేదు ఇంకొంచెం బెటర్ గా ఉండాల్సింది. ఎడిటింగ్ వర్క్ లో చెప్పడానికి ఏమి లేదు. చాలా వరకు పనికిరాని బోరింగ్ సన్నివేశాలే ఉన్నాయి . సో తాను ఎన్ని కటింగులు వేసినా ఈ సినిమాని కాపాడడం కొంచెం కష్టమే. సోమినేని రామకృష్ణ నిర్మాణం వహించారు. తన ఖర్చు సినిమాలో కనిపిస్తుంది కానీ ఆ ఖర్చుకి సరైన ఫలితాన్ని అందుకోవడంలో మిస్ ఫైర్ అయ్యింది.

ఇక ఫైనల్ గా చెప్పొచ్చేది ఏంటంటే.. రెండో సినిమాకే మాస్ ఇమేజ్ తెచ్చుకోవాలని చాలా మందికి ఉండొచ్చు. కానీ ఆ మాస్ ని వెతుక్కుంటూ వెళ్లే ప్రయాణంలో అశోక్ గల్లా నటుడుగా పర్వాలేదు కానీ ఇంకా కష్టపడాల్సి ఉంది. సినిమా థీమ్ ఒకే అనిపిస్తుంది. అలాగే కొన్ని ట్విస్ట్ లు ఇంటర్వెల్ బ్లాక్, క్లైమాక్స్ మైథలాజి టచ్ కొంచెం బాగా అనిపిస్తాయి. కానీ సినిమా తెరకెక్కించే విధానంలో అస్సలు పస లేదు. చాలా బోరింగ్ ట్రీట్మెంట్ తో ఒక అవుట్ డేటెడ్ సినిమా చూస్తున్న ఫీలింగ్ ని ఈ "దేవకీ నందన వాసుదేవ" మిగులుస్తుంది. సో ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులకి అంత రుచించదు.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com